క్లుప్తంగా

14న చలో ఢిల్లీ



నిజామాబాద్ రూరల్: అఖిల భారత రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఈ నెల14న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డివిజన్ కార్యదర్శి సాయిరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, నిరసన తెలుపుతున్న రైతాంగంపై దాడులు చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, 14న చలో ఢిల్లీకి పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమానికి రైతులు భారీగా తరలి రావాలని కోరారు. నాయకులు దేవస్వామి, కృష్ణాగౌడ్, బన్నీ, సాయినాథ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి



జక్రాన్‌పల్లి: పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవరించాలని ఎంఈవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని తొర్లికొండ ఎస్సీ బాలుర వసతిగృహంలో శనివారం ఆయన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యవసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు గమనించాలన్నారు. వార్డెన్ సంతోష్, సురేష్, నరేష్, హెచ్ఎం అశోక్, రామకృష్ణ, గంగాధర్ పాల్గొన్నారు.

యానంపల్లిలో టీబీ వైద్య శిబిరం



నిజామాబాద్ రూరల్(డిచ్‌పల్లి): మండలంలోని యానంపల్లిలో శనివారం మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి శంకర్ ఆధ్వర్యంలో టీబీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ గ్రామంలో ఎవరైనా టీబీ వ్యాధితో బాధపడుతున్నారనే విషయంపై సర్వే ప్రారంభించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది రవిగౌడ్, పద్మ, స్రవంతి, గంగుబాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని రిషి పబ్లిక్ స్కూల్‌లో శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు దంత, కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి ప్రసన్నకుమారి, వైద్య నిపుణులు, క్లబ్ మాజీ అధ్యక్షుడు పీబీ కృష్ణమూర్తి,దంత వైద్యురాలు పూల మీరా, క్లబ్ ప్రతినిధులు బాబురావు, ధన్‌పాల్ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



సిరికొండ: మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. మండలకేంద్రానికి చెందిన పార్టీ నాయకుడు తాహెర్‌బిన్ హందాన్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టపాసులు కాల్చి, సంబురాలు చేసుకున్నారు. నాయకులు బాకారం రవి, నర్సారెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, సంతోష్, సంతోష్‌నాయక్, మల్లేష్‌యాదవ్, కుందేళ్ల శ్రీనివాస్, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, లియాఖత్‌అలీ, సంతోష్‌నాయక్, లింబాద్రి, నరేష్, శ్రీధర్, దిగంబర్, ఆసిఫ్, మహిపాల్, చందర్‌నాయక్‌పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నిజామాబాద్‌రూరల్: నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం బీటీఏ స్టేట్ వాల్ క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు సాయిలు, స్వామినాయక్, సంతోష్‌నాయక్, సాగర్, ప్రకాష్‌పవార్, కొండ ఆశన్న, సయ్యద్ యూసుఫ్, యాకూబ్‌ఆలీ, కేశవ్‌నాయక్, సురేందర్, భీమ్‌రావు పాల్గొన్నారు.



ఎల్లమ్మగుట్టలోని పూలాంగ్‌వాగుపై లో లెవల్ బ్రిడ్జి

హై లెవల్ బ్రిడ్జికి మోక్షమెన్నడో?

- వర్షాలు కురిసినప్పుడు నిండుగా ప్రవహిస్తున్న పులాంగ్ వాగు
- బ్రిడ్జి దాటేందుకు స్థానికుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో వాగుపై హై లెవల్ బ్రిడ్జిని ఎప్పుడు నిర్మిస్తారని స్థానికులు ఎదురు చూస్తున్నారు. లో లెవల్ బ్రిడ్జి నిర్మాణంతో పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కాలేదంటున్నారు. హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని కొత్తగా ఇండ్లు నిర్మించుకున్న వారు ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాకపోవటంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన రైతులు వాగుకు అటువైపు ఉన్న తమ వ్యవసాయభూముల్లోకి వెళ్లడానికి బాలహనుమాన్ వద్ద పూలాంగ్‌వాగు దాటేందుకు అనేక ఇబ్బందులు పడేవారు. వర్షాకాలంలో వాగు నిండుగా ప్రవహిస్తే పూలాంగ్ చౌరస్తా మీదుగా దాదాపు ఆరు కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లేవారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 2010లో అప్పటి ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ చొరవతో రూ.10లక్షలతో లో లెవల్ బ్రిడ్జి నిర్మించారు. అనంతరం బాలహనుమాన్ మందిరం ప్రాంతంలో కొన్ని సంవత్సరాల క్రితం నుంచి అనేకమంది కొత్త ఇండ్ల నిర్మించుకుంటున్నారు. వీరు ఎల్లమ్మగుట్ట చౌరస్తా వైపు లో లెవల్ బ్రిడ్జిపై నుంచే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. ఈ బ్రిడ్జి పైనుంచి కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లే వీలుంది. కార్లు ఉన్నవారు శ్రీనగర్‌కాలనీ మీదుగా చుట్టూ తిరిగి వెళ్తున్నారు. వర్షాకాలంలో లో లెవల్ బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తే రోడ్డును మూసివేస్తున్నారు. దీంతో స్థానికులు ఇతర మార్గాల ద్వారా చుట్టూ తిరిగి వెళ్తున్నారు. పూలాంగ్‌వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించి తాము ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంపీ దృష్టికి తీసుకెళ్లాం



పూలాంగ్‌వా గుపై హై లెవ ల్ బ్రిడ్జి నిర్మించాలని ఆరు నెలల క్రితం ఎంపీ అర్వింద్ దృష్టికి తీసుకెళ్లాం. బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పనులు త్వరగా మొదలుపెడుతారని ఎదురుచూస్తున్నాం.

– బొబ్బిలి వేణు, ఎల్లమ్మగుట్ట

ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



వాగుకు అటుపక్కన వ్యవ సాయ భూము లు ఉండటంతో ఎన్నో ఏళ్లు పూలాంగ్‌వాగు దాటి వెళ్లేందుకు కష్టాలు పడ్డాం. లో లెవల్ బ్రిడ్జిని వ ర్షాకాలంలో మూసివేస్తే ఇబ్బందులు తప్పడం లేదు. వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మిస్తేనే సమస్యకు పరిష్కారం.

– పంచరెడ్డి ఎర్రన్న, ఎల్లమ్మగుట్ట

ప్రభుత్వం స్పందించాలి



పూలాంగ్‌వాగుపై నగరంలోని ఆరు ప్రాంతాల్లో హై లెవల్ బ్రిడ్జీలు నిర్మించారు. ఇప్పుడు బాలహనుమాన్ ప్రాంతంలో అనేకమంది ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిడ్జిని నిర్మించాలి. అప్పుడే స్థానికులకు ఎంతో సౌకర్యం ఉంటుంది.

ఒడ్డెపు ప్రభాకర్, ఎల్లమగుట్ట

పెద్ద బ్రిడ్జి నిర్మించాలి



బాలహనుమాన్ వద్ద ప్రస్తుతం చిన్న బ్రిడ్జి ఉంది. దీనిని తొలగించి పెద్ద బ్రిడ్జి నిర్మిస్తే ఎల్లమ్మగుట్ట, శ్రీనగర్ కాలనీలకు అనుసంధానం ఏర్పడుతుంది. తద్వారా రెండు కాలనీవాసుల రాకపోకలు సులభమవుతుంది.

– పంచరెడ్డి శంకర్, ఎల్లమ్మగుట్ట

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- నడిపల్లిలో గృహజ్యోతి ప్రారంభం





మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. వినియోగదారులకు జీరో బిల్లు అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్(డిచ్‌పల్లి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంట్ బిల్లు కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో జీరో విద్యుత్ బిల్లు వచ్చేవారు మొత్తం 49 లక్షల లబ్ధిదారులు ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను విడతల వారీగా ప్రజలకు అందిస్తామని ఆయన వివరించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అర్హులను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఘన్‌పూర్ గ్రామంలో రైల్వే గేట్ సమస్యను ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి, రేవంత్‌రెడ్డితో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ సహాయంతో రైల్వే అండర్ గ్రౌండ్ వంతెన నిర్మాణం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. రాష్ట్రంలో పసుపు ఉత్పత్తి తక్కువ, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ధర పెరుగుతుందన్నారు. బీజేపీ నాయకులు ధర పెంచుతుంది మేమే అన్నట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ముప్పగంగారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, విద్యుత్‌శాఖ అధికారులు రవీందర్, ఉత్తమ్, శ్రీనివాస్, సాయిలు, తరుణ్, శ్రీనివాస్, కిషన్‌రావు గంగాధర్, రామచందర్, చందునాయక్, షాదుల్లా, రవీందర్, శ్యామ్సన్, రామకృష్ణ, సుధీర్, తహసిల్దార్ ప్రభాకర్, వాసు, కోట్ల భాస్కర్ దమ్మారెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

నిజామాబాద్ రూరల్(డిచ్‌పల్లి): ఇటీవల బీహార్‌లో జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్‌బా ల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు ప్రతిభ చాటింది. దీంతో జట్టులోని జిల్లా క్రీడాకారులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం ఆయన నివాసంలో అభినందించారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షు డు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగా మోహ న్, గడిల శ్రీరాములు, కోపూరి సంగీతరావు, జైపా ల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని మరువొద్దు





నగరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్.. పద్మనాభస్వామి రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే, భక్తులు

నిజామాబాద్‌అర్బన్: మన సంస్కృతిని, మాతృభూమిని మరువొద్దని, ప్రతి ఒక్కరూ మన సంప్రదాయాలను పాటించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని కోటగల్లీలోగల సరస్వతీ శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఎమ్మెల్యే జ్ఞాపికలు అందజేశారు. పవన్ కేడియా, బొద్దుల రాజేంద్రప్రసాద్, దత్త జాదవ్, గోపాల్ సింగ్, నాగరాజ్ శర్మ, సరిత పాల్గొన్నారు.

పద్మనాభస్వామికి ఎమ్మెల్యే పూజలు..

నిజామాబాద్‌రూరల్: మండలంలోని మల్కాపూర్(ఏ), లక్ష్మాపూర్ గ్రామాల మధ్యగల అనంత పద్మనాభస్వామి ఆలయంలో శనివారం ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి రథోత్సవం నిర్వహించగా, ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి పాల్గొని, రథాన్ని లాగారు. ఆయా గ్రామాల వీడీసీ ప్రతినిధులు చిన్న గంగారాం, రాంరెడ్డి, అర్చకులు రామణచారి, భక్తులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పద్మశాలి సంఘం భవనంలో శనివారం జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా 21 పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అనుమల్ల సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతన అధ్యక్షుడిగా బిజ్జు దత్తాద్రి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పుల్గం హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శిగా అవదూత దశరథం, కోశాధికారిగా గుడ్ల భూమేశ్వర్ ఎన్నికయ్యారు. జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు దీకొండ యాదగిరి, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

సరోజినినాయుడుకు ఘన నివాళి

సిరికొండ: మండల కేంద్రంలోని కిడ్స్‌పార్క్ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధురాలు, నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినినాయుడు వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ ఆసిఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

నిజామాబాద్ రూరల్(డిచ్‌పల్లి): డిచ్‌పల్లిలోని ఏడోబెటాలియన్‌లో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అసిస్టెంట్ కమాండెంట్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఐలు వెంకటేశ్వర్లు, ప్రహల్లాదు , నరేష్ పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూపరింటెంట్ లక్ష్మీపతి, సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, టైపిస్ట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

సుభాష్‌నగర్: నగర శివారులోని ఆలంబన వృద్ధాశ్రమంలో శనివారం ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంతెన రాజేష్, వలంటీర్ గాజర్ల యశ్వంత్, వృద్ధులు పాల్గొన్నారు.



పాత కలెక్టరేట్ ఎదుట నిలిపి ఉంచిన చెత్తను తొలగించే యంత్రం

నేటి చిత్రం..

మూడేళ్లుగా.. మూలన..

నగరంలోని పెద్దపెద్ద డ్రైయినేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, నీటినిల్వలను తొలగించడానికి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చెత్తను తొలగించే యంత్రం(సుసర్ మిషిన్ లారీ)ని కొనుగోలు చేశారు. పారిశుధ్య కార్మికులతో వ్యర్థాలను, నీటిని తీయించడానికి వీలులేని ప్రదేశాల్లో ఈ మిషిన్‌తో తీయించవచ్చు. సుమారు రూ.80 లక్షలు పెట్టి మూడేళ్ల కిందట ఈ లారీని కొనుగోలు చేశారు. కానీ దీనిని ఇప్పటి వరకు వాడకంలోకి తేలేదు. దీంతో ఈ మిషిన్‌ను పాత కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ వాహనాలు నిలిపే వద్ద ఓ మూలన పెట్టి ఉంచారు. అధికారులు స్పందించి మిషిన్‌ను వినియోగంలోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

హక్కులపై అవగాహన ఉండాలి



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌నాగారం: సెక్స్ వర్కర్లకు వారి హక్కులపై అవగాహన ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్న గారి విఠల్‌రావు అన్నారు. నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో శనివారం సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాబారు. సమాజంలో వారికి కూడా హక్కులున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం సెక్స్ వర్కర్లకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులు వీరేశం, సుధాకర్, భానుప్రియ, మోయిజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా శ్రీరాముడి పల్లకీసేవ



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఖిల్లా రామాలయంలో శనివారం శ్రీరాముడి పల్లకీసేవ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు భజన కీర్తనలు ఆలపిస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. విశేష పూజల అనంతరం ఆలయం అర్చకుడు భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. మున్సిపల్ మాజీ ఉద్యోగి అశోక్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం చేశారు.

ఎల్లమ్మ దేవి ఆలయంలో యజ్ఞం



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మదేవి ఆలయం వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

4న బాపూజీ వచనాలయానికి భూమి పూజ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బాపూజీ వచనలయం నూతన భవన నిర్మాణానికి ఈ నెల 4న భూమి పూజ చేయనున్నట్లు లైబ్రరీ చైర్మన్ భక్తవత్సలం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రజాప్రతినిధులు తదితరులు విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,800	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	59,755		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	వ్యూహం (తెలుగు) - 10.55, ఊరు పేరు భైరవ కోన - 01.30, సమరసింహా రెడ్డి - 4.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 7.30, 10.30
స్క్రీన్-2	చారి-111 (తెలుగు) - 11.00, 1.40, హనుమాన్ - 04.30, వ్యూహం - 07.30, కిక్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మా ఊరి రాజారెడ్డి (తెలుగు) - 10.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 1.30, భూతద్దం భాస్కర్ - 4.20, 10.20, ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 11.00, 1.55, 4.50, 7.45, 10.40
స్క్రీన్-2	డ్యూన్ - 2 (ఇంగ్లిష్) - 10.00, చారి 111 - 1.35, 10.10, వ్యూహం - 4.25, భూతద్దం భాస్కర్ (తెలుగు) - 7.10
స్క్రీన్-3	భూతద్దం భాస్కర్ (తెలుగు) - 12.10, డ్యూన్-2 (ఇంగ్లిష్) - 3.10, 6.40, 10.10
స్క్రీన్ -4	ఇంటి నెం.13 (తెలుగు)-1.05, కిక్ - 3.50, ఆర్టికల్ 370 (హిందీ) 7.15
దేవి	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు)
నటరాజ్	ఇంటి నెం. 13 (హిందీ)
లలితామహల్	సమరసింహా రెడ్డి - 11.00, 9.15, కిక్ (తెలుగు) - 2.15, 6.00
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)

సమాచారం..

మహా శివరాత్రి ఉత్సవాలకు కళాకారులకు ఆహ్వానం

నిజామాబాద్ సిటీ: నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో ఈ నెల 8న మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించే జాగరణ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళాకారులను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో గింజుపల్లి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. మహా శివరాత్రి రోజున ఆలయంలో జాగరణ, నిశిపూజా సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

టెండర్లు వాయిదా

నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలో తైబజార్, స్లాటర్‌హౌస్, బీఫ్‌లకు సంబంధించి టెండర్ ప్రక్రియను శనివారం డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఫ్ టెండర్ రూ.23 లక్షలకు ఒకరు దక్కించుకోగా, తైబజార్, స్లాటర్‌హౌస్(మేకలు)కు ఎవరూ రాకపోవడంతో, వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు.

రెవెన్యూ పరిష్కార మేళా

నిజామాబాద్‌నాగారం: నగరంలో రెవెన్యూపరంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈనెల 31వరకు ప్రతి మంగళ, గురు, ఆదివారాల్లో పరిష్కార మేళాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ తెలిపారు. ఆస్తి, నీటి పన్నుల సమస్యలను మేళాకు హాజరై పరిష్కరించుకోవాలన్నారు.